# రాధాకృష్ణన్

## జీవిత చరిత్ర

ఆంగ్లమూలం
సర్వేపల్లి గోపాల్

తెలుగు సేత
టంకశాల అశోక్

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | *ఉపోద్ఘాతం* | xiii |
| | *కృతజ్ఞతలు* | xv |
| | *సంక్షిప్త నామాలు* | xvi |
| | **మొదటి భాగం** | |
| | పీఠిక | 1 |
| 1. | పేదరికం, తత్త్వశాస్త్రం | 11 |
| 2. | మైసూర్ | 43 |
| 3. | 5 వ జార్జ్ పీఠం | 63 |
| 4. | పాశ్చాత్యదేశాలకు మొదటి ప్రయాణం | 85 |
| 5. | కలకత్తా, ఆక్స్‌ఫర్డ్ | 97 |
| 6. | ఆంధ్ర విశ్వవిద్యాలయం | 141 |
| 7. | స్పాల్డింగ్ పీఠం | 169 |
| 8. | బనారస్ | 189 |
| | **రెండవ భాగం** | |
| | పీఠిక | 223 |
| 9. | విశ్వవిద్యాలయాల కమిషన్ | 227 |
| 10. | మాస్కో రాయబార కార్యాలయం | 244 |
| 11. | ఉపరాష్ట్రపతి | 297 |
| 12. | రాష్ట్రపతి | 357 |
| 13. | పలు స్థాయిలలో సాగిన జీవితం | 423 |

# 1

## పేదరికం, తత్త్వశాస్త్రం

సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టుకకు సంబంధించిన ముఖ్యవిషయంలో అనేకం మనకు స్పష్టంగా తెలియవు. అధికారిక సమాచారం ప్రకారం ఆయన మద్రాసు నగరానికి వాయవ్యాన, దేవాలయాలకు పేరుపడిన తిరుత్తణి అనే చిన్న పట్టణంలో 1888 సెప్టెంబర్ 5న జన్మించాడు. సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ అనే పేద బ్రాహ్మణ దంపతులకు ఆయన రెండవ కుమారుడు. అయితే తన జన్మదినం 1887 సెప్టెంబర్ 20 అన్నది రాధాకృష్ణన్ నమ్మకం. ఆయన తండ్రి నిజంగా వీరాస్వామేనా అన్నది అంతకన్న ముఖ్యమైన సందేహం. నిజమైన తండ్రి కొన్నాళ్లు అక్కడ పనిచేసిన ఒక వైష్ణవుడైన అధికారి అన్నది స్థానికంగా ఉండిన వదంతి. సీతమ్మ సోదరుడు, రాధాకృష్ణన్ మేనమామ అయిన ఒక స్థానిక ప్రభుత్వోద్యోగి, తన పై అధికారిని సంతోష పెట్టేందుకు ఆయనకు తన సోదరికి మధ్య రహస్య సమాగమం ఏర్పాటు చేసాడని అంటారు. రాధాకృష్ణన్, ఆయన నలుగురు సోదరులు ఒకసోదరి ఒకే వారసత్వ లక్షణాలు గలవారని నమ్మటం కష్టం. అందువల్ల ఈ వదంతికి మరింత బలం చేకూరుతున్నది. మేధాశక్తిపరంగా చూసినా, రూపురేఖలను బట్టి అయినా రాధాకృష్ణన్ భిన్నమైన వ్యక్తిగాతోస్తుంది. ఈ విధమైన ఆలోచనను స్వయంగా ఆయన కూడా ఆమోదించాడు. అందువల్ల తన తల్లిపట్ల కలిగిన విముఖతతో, ఆమె జీవించి ఉండిన సుదీర్ఘకాలమంతా తనను దూరంగా ఉంచాడు. కాని తండ్రి అనే పేరున్న వీరాస్వామితో మాత్రం సన్నిహితంగా ఉన్నాడు.

వీరాస్వామి పూర్వికులు 18వ శతాబ్దపు మధ్యకాలంలో, మద్రాసుకు ఉత్తరాన సుమారు 200 మైళ్ల దూరంలో తూర్పు సముద్ర తీరానగల సర్వేపల్లి అనే గ్రామం నుంచి